విశాలాంధ్ర
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

కేంద్ర కారాగారంలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: హైకోర్టు ఉత్తర్వుల ప్రకారంనెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి యామిని ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎం శ్రీనివాసులు నాయక్ అధ్వర్యంలో నెల్లూరు కేంద్ర కారాగారము నందు న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది శ్రీనివాసులు నాయక్ మాట్లాడుతూ బయట ఉన్న ముద్దాయిల యొక్క తల్లిదండ్రులు కలవడానికి వచ్చిన వారితో ముందుగా ఇంటర్వ్యూస్ సరిగా ఇస్తున్నారా లేదా అని అడిగి ఆరా తీసినారు తదుపరి న్యాయసహాయం భారతదేశంలో వ్యక్తుల మధ్య వచ్చే తగాదాలు కోర్టు ద్వారా పరిష్కరించుకోవడానికి అధిక కాలం పట్టటమే గాక అధిక శ్రమ ఖర్చులతో కూడిన పని సాధారణ ప్రజలు ఈ ఖర్చును భరించలేరు పేదరికం సామాజికంగానూ ఆర్థికంగానూ వెనుకబాటుతనం నిరక్షరాస్యత మొదలైన కారణాలతో పౌరునికి న్యాయ పాలన అందుబాటులో లేదు అయితే 39 (అ రాజ్యాంగ అధికరణ ప్రకారం ప్రభుత్వం చట్టం ద్వారా నిర్దిష్టమైన ప్రణాళికలతో ప్రజలకు ముఖ్యముగా ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్న వర్గాలకు నిరక్షరాస్యులకు అంగవైకల్యం ఉన్న వ్యక్తులకు ఉచిత న్యాయ సహాయం అందజేయాలి ఈ దిశలో ప్రభుత్వం 1987 సంవత్సరంలో న్యాయ సేవధికార సంస్థల చట్టాన్ని రూపొందించి దేశవ్యాప్తంగా న్యాయ సేవ అధికార సంస్థలను ఏర్పాటు చేసి ప్రతిష్టమైన ఉచిత సేవలు సమాజంలోని వెనుకబడిన వర్గాలకు మహిళలకు అందజేయాలని సంకల్పించింది అలాగే అక్కడ ముద్దాయిలను ఉద్దేశించి తెలిసో తెలియకో చేసిన తప్పులు మరలా చేయరాదని ఇకనైనా బయటికి వెళ్లిన తర్వాత మంచిగా బతకాలని తల్లిదండ్రులు భార్య బిడ్డలతో సంతోషంగా ఉండాలని తెలిపినారు అలాగే మీకు అవసరమైతే ఉచితంగా లాయర్ ఏర్పాటు చేస్తామన్నారు తదుపరి గ్రీవెన్స్ బాక్స్ ఓపెన్ చేసి చూసినారు తదుపరి ఉమన్ రిమాండ్ ముద్దాయిలతో కూడా మాట్లాడినారు ఈ కార్యక్రమంలో జైలు అడిషనల్ సూపరిటెండెంట్ ఆఫ్ పోలీస్ మహేష్ బాబు జైలర్ వి రమేష్ లాయర్ ఏ దొరస్వామి పాల్గొన్నారు.

వ్యక్తిగత భద్రత ఎంతో అవసరం:సిఈఓ

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:ఆదాని కృష్ణపట్నం పోర్ట్ ఉద్యోగులు కార్మికులు వ్యక్తి గత భద్రతతో పాటించాలని ఆదాని కృష్ణపట్నం పోర్టు సిఈఓ జిజె రావు పేర్కొన్నారు. ఆదాని కృష్ణపట్నం పోర్టులో భద్రతా వారోత్సవాల్లో ముగింపు కార్యక్రమంలోభాగంగా శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భద్రత తో మెలగాలని ఆయన ఉద్యోగులకు కార్మికులకు సూచించారు. అదాని కృష్ణపట్నం పోర్టులో భద్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది భద్రతా చర్యలు పాటించిన మెరైన్ డిపార్ట్ మెంట్ కు ఆయన రోలింగ్ షీల్డ్ అందించారు. పది రోజుల పాటు భద్రతా వారోత్సవాల లో పాల్గొన్న అందరిని ఆయన అభినందించారు. భద్రతా వారోత్సవాలు లో నిర్వహించిన వివిధ కార్యక్రమంలో ప్రతిభ చూపిన వారికి ప్రోత్సాహకాలు ఈ సందర్భంగా అందించారు. రోజు ప్రతి ఒక్కరూ భద్రతా చర్యలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో సేఫ్టీ హెడ్ రామకృష్ణ,జి వేణుగోపాల్, మోహిత్ షేకావత్ ,శ్రీకాంత్, పాడియా, వివిధ విభాగాల హెచ్ ఓ డి లు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకోసం కృషి చేయండి: జడ్పిటీసీ

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ సీపీ బలపరిసిన ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషిచేయాలని జడ్పిటీసీ ఇంటూరి భారతి కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పు రాయలసీమ (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు)పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి విద్యావంతుడు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి బహుమతి గా ఇవ్వాలని అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చారని అన్నారు ముఖ్యమంత్రి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ చేస్తూ ముందుకు సాగుతున్నారని ఇటువంటి ముఖ్యమంత్రి ఏ రాష్ట్రం లోను లేదని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వనటువంటి హామీలను కూడా నెరవేరుస్తూ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగుబలహీన వర్గాలకు పెద్దపీట వేస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రజల సంక్షేమమే ధ్యేయమని ఇలాంటి ముఖ్యమంత్రి ని తిరిగి మళ్ళీ ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి కి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు

మండలి రద్దు చేయాలనుకున్న వారు ప్రజల ఓట్లతోపనేంటి: ఆలపాటి, అజీజ్

విశాలాంధ్ర-నెలూరు బ్యూరో:నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 24వ డివిజన్ కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ నందు మాజీ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తడకపల్లి సుధ ఆధ్వర్యంలో తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ తెలుగుదేశం పార్టీ జాతీయ క్రమశిక్షణ కమిటీ సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైసిపి అభ్యర్థులకు ప్రజలుఓటు ఎందుకు వేయాలని అడిగే పరిస్థితికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన విషయం చాలా స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు.వ్యవస్థల పైన నమ్మకం లేని వారికి, శాసనమండలి వ్యవస్థ రద్దు చేయాలనుకున్న వారికి మా ఓటుతో ఏం పని అని ప్రశ్నించే స్థాయికి ప్రజలు వచ్చారంటే ఇదే నిజమైన మార్పని అన్నారు.వ్యవస్థలను నాశనం చేసే ముద్దాయిలకు, ఓటు వేయమని ప్రజలు తెల్చి చెప్తున్న విషయం అందరూ గమనిస్తున్నామని, ధాత్రుత్వ వ్యక్తిత్వం కలిగిన మంచి మనిషిని అభ్యర్థిగా నిలబెట్టామని తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూజగన్మోహన్ రెడ్డి పాలనతో ప్రజలు విసిగి వేసారి పోయారని ఏ ఇంటికి వెళుతున్న చిరునవ్వుతో స్వాగతిస్తున్నారని జగన్మోహన్ రెడ్డి కి చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు.నవరత్నాలు మొత్తం ఒక బూటకమని వివిధ ఆంక్షలు పెట్టి ప్రజలకు ఒక్కరత్నం కూడా అందకుండా చేస్తున్నారని విమర్శించారు.ఆంధ్ర రాష్ట్రంలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉన్నామని,రాష్ట్రంలోఈవర్గంవారు కూడా సంతోషంగా లేరని ఆవేదనవ్యక్తపరిచారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మందికి అమ్మఒడి ఇస్తానని చెప్పి వివిధ ఆంక్షలు పెట్టి 5 ఎకరాల పొలం లేని వారికి కూడా వేరే వారి పొలానికి లింక్ చేసి అమ్మఒడి రాకుండా చేశారని తెలిపారు..తెలుగుదేశం పార్టీ తరపున నిలబడిన అభ్యర్థి మంచి దాతృత్వం కలిగిన వ్యక్తిని వైసీపీ అభ్యర్థి నేరచరిత్ర కలిగిన వ్యక్తి అని పట్టభద్రులందరూ ఆలోచించి ఓటు వేయాలని తెలిపారు.మాజీ శాసన సభ్యులు కంభం విజయరామి రెడ్డి, ఈదర శ్రీనివాసులు, భులక్ష్మి, జగన్, శేషా రెడ్డి, కాపా భాస్కర్, వెంకట శేషు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ఎన్నికల ప్రచారం: సర్పంచ్

విశాలాంధ్ర -మనుబోలు: తూర్పు రాయలసీమ పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్ సిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీ గెలిపించాలని కొమ్మలపూడిలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈనెల13వ తేదీన జరిగే ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికలకు ప్రజల కష్టాలు తెలిసిన,నిరుద్యోగుల సమస్యలు నివారించగలిగిన, రాష్ట్ర అభివృద్ధికి సహకరించగల నాయకుడు పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని వైస్సార్సీపీ పార్టీ తరపు అభ్యర్థిగా నియమించటం జరిగింది. సర్వేపల్లి శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖమాత్యులు గౌ శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశం మేరకు కొమ్మలపూడి గ్రామంలోని వైస్సార్సీపీ నాయకులు అందరం పట్టభద్రులను సంప్రదించి వైస్సార్సీపీ గెలుపుకు మరియు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాల్సిన కర్తవ్యం మనందరిమీద ఉన్నదని తెలియచేసారు. వైస్సార్సీపీ పార్టీ అభ్యర్థి పేర్నేటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని అఖండ మెజారిటీ తో గెలిపించి,నేటితరం నిరుద్యోగులకు,రేపటి తరం యువతకు ఉజ్వల భవిష్యత్ ని అందించాల్సిన గొప్ప భాద్యత పట్టభద్రుల ఓటర్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బందేల వేణుగోపాల్, గుండాల శిరీష, వైస్ చైర్మన్ చందలూరు శ్రీనివాసులు, కో ఆప్షన్ సభ్యుడు నాగూర్ భాష, సచివాలయం కన్వీనర్ చందులూరు రఘురామయ్య, గృహ సారథుల బట్ట మస్తాన్, గుండాల రమేష్, గుమ్మా శీను, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా ఏర్పాట్లు:కలెక్టర్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: జిల్లాలో ఈ నెల 13వ తేదీన జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి కె.వి.ఎన్. చక్రధర్ బాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చక్రధర్ బాబు, మీడియాతో మాట్లాడుతూ, జిల్లాలో ఈ నెల 13వ తేదీన జరగనున్న పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. రెవెన్యూ, పోలీసు, ఇతర శాఖల సమన్వయంతో కేంద్ర ఎన్నికల సంఘం జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయుటకు ప్రతి మండలంలో ఎంసిసి టీములను, ఎఫ్.ఎస్.టి టీములను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఎన్నికల సిబ్బంది నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం ప్రక్రియ పూర్తి చేయడంతో పాటు పోలింగ్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలను కూడా పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి 1,07,635 మంది ఓటర్లు, , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన ఓటర్లు 8,165 మంది వున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 4 రెవెన్యూ డివిజన్స్ పరిధిలో పోలింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు ఆయా డివిజన్ పరిధిలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, రెసెప్షన్ కేంద్రాన్ని, స్ట్రాంగ్ రూము ను ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. ఓటర్ రోల్ కాపీలను రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు అందచేయడం జరిగిందన్నారు. జిల్లాలో పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి మొత్తం 169 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుచున్నదని, అందులో పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికకు 129 పోలింగ్ కేంద్రాలను, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 40 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. గత ఎన్నికల సంఘటనల దృష్ట్యా 95 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అందులో 79 పట్టభద్రులు పోలింగ్ కేంద్రాలు, 16 ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో పోలింగ్ సిబ్బంది విధులు నిర్వర్తించుటకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటుతో పాటు వేసవికాలం దృష్ట్యా పోలింగ్ రోజున ఓటర్లుకు త్రాగునీటి సదుపాయం ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అన్నీ పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించడంతో పాటు సూక్ష్మ పరిశీలకులను నియమించడం జరిగిందన్నారు. వెబ్ కాస్టింగ్ ప్రక్రియకు సంబంధించి ఇంజనీరింగ్ విద్యార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వడం జరిగిందని కలెక్టర్ వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను సూక్ష్మ పరిశీలకులుగా నియమించడం జరిగిందని కలెక్టర్ వివరించారు. గుర్తించిన ప్రతి క్రిటికల్ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ ప్రక్రియపై వీడియో తీయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికకు 284 పెద్ద బ్యాలెట్ బాక్సులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు 88 మీడియం బ్యాలెట్ బాక్సులు వినియోగిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. పోలింగ్ అయిన వెంటనే జిల్లాలోని 4 డివిజన్ల లోని రెసెప్షన్ కేంద్రాల నుండి బ్యాలెట్ బాక్సులను నేరుగా చిత్తూరుకు పంపడం జరుగుతుందన్నారు.ఎమెల్సీ ఎన్నికల నిర్వహణకు గాను 1350 మంది పోలీసు సిబ్బందిని, 1729 మంది పోలింగ్ సిబ్బందిని నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ విధుల్లో వున్న వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సదుపాయం రేపటి వరకు అనగా, ఈ నెల 11వ తేదీ వరకు వుంటుందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటి వరకు 301 మంది పోస్టల్ బ్యాలెట్ వోటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటర్ స్లీప్ ల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఓటర్ స్లీప్ తో పాటు ఓటరు తప్పనిసరిగా కేంద్ర ఎన్నికల సంఘం గుర్తించిన ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్ వంటి 12 రకాల ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక గుర్తింపు కార్డును తీసుకురావాల్సివుంటుందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల విధానంపై ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎంసిసి లో భాగంగా ఇప్పటి వరకు 1,12,850 రూపాయల నగదును, 2,16,465 రూపాయల విలువగల ఇలిసిట్ లిక్కర్ ను, 16 లీటర్ల ఐడి ఆరాక్ ను, 12 కేజీల గంజాను, 1000 లీటర్ల ఎఫ్.జె. వాష్ ను, 4 వాహనాలను సీజ్ చేయడం జరిగిందని, వీటి మొత్తం విలువ 7 లక్షల రూపాయల వరకు వుంటుందని కలెక్టర్ తెలిపారు. ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ రోజున అన్నీ ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. 11వ తేది సాయంత్రం 4 గంటల నుండి 13వ తేది సాయంత్రం 4 గంటల వరకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎలాంటి ప్రచారం చేయరాదని అలాగే ఎగ్జిట్ పోల్ నిర్వహించడం గాని, ఎన్నికల ఒపీనియన్ పోల్ సర్వే నిర్వహించడం గాని చేయరాదని కలెక్టర్ వివరించారు. ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్నీ ఏర్పాట్లు చేపట్టడమైనదని, ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ పాత్రికేయుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, ఆడిషనల్ ఎస్.పి లు హిమవతి, శ్రీనివాసరావు, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి: ఏఐటియుసి, సిఐటియు

విశాలాంధ్ర-కందుకూరు: పిడిఎఫ్ తరపున పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీగడ వెంకటేశ్వర రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి గెలిపించాలని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న పోకిరెడ్డి బాబురెడ్డిని గెలిపించాలని ఏఐటియుసి, సిఐటియు నాయకులు కోరారు. స్థానిక కోటారెడ్డి భవన్లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ చట్టసభలలో ప్రజా సమస్యలపై గొంతు ఎత్తితేనే సమస్యల పరిష్కారం అవుతాయని ఆ సమస్యల పరిష్కారానికి పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించి చట్టసభలకు పంపిస్తే రాష్ట్ర ప్రజలు సమస్యలు పరిష్కరించడానికి వీలుగా ఉంటుందని అన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు ప్రవేశపెట్టి ప్రజలను అనేక ఇబ్బందులను పెడుతున్నారని అన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని నమ్మబలకి గద్దెనెక్కిన ఈ ప్రభుత్వాలు యువతకు అన్యాయం చేశారని వారు ఆరోపించారు. ఉద్యోగ సమస్యలను పరిష్కరించకుండా వారిని మరింతగా ఇబ్బందులు పెట్టేలా చర్యలు చేపడుతున్నారని వారు విమర్శించారు. అన్ని సమస్యలు పరిష్కారం కావాలంటే శాసనమండలిలో పిడిఎఫ్ బలపర్చిన అభ్యర్థులు ఉంటేనే అది సాధ్యపడుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సల్మా, ఏఐటీయూసీ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్ సిఐటియు పట్టణ కార్యదర్శి ఎస్ఏ గౌస్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి. సురేష్ బాబు, ఏఐవైఎఫ్ నాయకులు దాసరి వెంకట్రావు ఏఐటీయూసీ నాయకులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర-నెల్లూరు సిటీ: సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 126వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక వేదాయపాలెం సెంటర్లోని సంఘ కార్యాలయంలో శుక్రవారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత పూలే చిత్రపటానికి సంఘ నేతలు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ సంఘ వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షులు ఉల్లిపాయల శంకరయ్య మాట్లాడుతూ దేశంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషిచేసిన ఉన్నత మైన వ్యక్తులలో జ్యోతిరావు పూలే దంపతులు ఉన్నారని కొనియాడారు. మహిళలు విద్యావంతులుగా తయారవ్వాలని మహిళల కోసం ప్రత్యేకంగా స్కూళ్లను ఏర్పాటు చేసిన ఘనత వారికే దక్కిందన్నారు. అలాగే అప్పట్లో శిరోముండలం, బాల్యవివాహాలను అరికట్టిన వ్యక్తు లలో పూలే దంపతులు కీలక పాత్ర పోషించాలని గుర్తు చేశారు. అటు వంటి మహోన్నత పూలే దంపతుల చరిత్రను భావితరాతలకు గుర్తుం డేలా ప్రభుత్వం పాఠ్య పుస్తకాలలో చేర్చాలని డిమాండ్ చేశారు. పూలే దంపతుల విగ్రహాలను రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలని, పూలే భవనాలను నిర్మించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కే.జయ రామరాజు, సిహెచ్.విజయ్ కుమార్, ఓ.మాధవరావు, పి.విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: కొండాయపాలెం లోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధం తిని ఘనంగా నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం భాస్కరరావు ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తో కలసి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు ఆయన మాట్లాడుతూ స్త్రీల విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు ఈ సందర్భంగా విద్యార్థులకు ఆమె జీవిత చరిత్రను తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హరీష్, సంధ్యారాణి వాలంటీర్లు వినీత రాశి మరియు విద్యార్థులు పాల్గొన్నారు

మనుబోలులో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -మనుబోలు: గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోశ్యామ్ ప్రసాద్ రెడ్డి ని అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించవలసిందిగా మనుబోలు గ్రామపంచాయతీ లో యాచవరం సంజీవయ్య కాలనీ లో శుక్రవారం ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారం చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆదేశాలతో ఈనెల 13 తారీఖున జరగబోవు ప్రకాశం - నెల్లూరు-చిత్తూరు పట్టుబద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ కి ప్రచారం ప్రారంభించిన మనుబోలు గ్రామ పంచాయతీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీనాయకులు మరియు సచివాలయం కన్వీనర్లు. పట్టుభద్రుల ఓటర్లను కలసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పేర్నిటి శ్యాంప్రసాద్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మనుబోలు ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి,నెట్ క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్ గౌడ్, సచివాలయ కన్వీనర్లు,చల్లా నవకోటి, కుడుముల వెంకటరమణయ్య గౌడ్ , నాయకులు ముంగర రవీందర్ రెడ్డి,చల్లా శంకరయ్య, కోసూరు కోటేశ్వరరావు గౌడ్, సోషల్ మీడియా కోకన్వీనర్లు దాసరి మహేంద్ర వర్మ ,మాజీ ఎంపీటీసీ చలగల దయాకర,బద్వేలు మాజీ సర్పంచ్ కృష్ణ, సచివాలయం కన్వీనర్ సోలాం అశోక్ గౌడ్, సర్వేపల్లి నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ గుంజి రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు విద్యార్థి సంఘాలు మద్దతు

విశాలాంధ్ర -నెల్లూరు బ్యూరో: విద్యార్థి జేఏసీ ,బీసీ విద్యార్థి సంఘం, సమాజ్ వాది లోహియా అధ్వర్యంలో తూర్పు రాయలసీమ టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ప్రచా రంలో భాగంగా విద్యార్థి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య సాయి మరియు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ మురళి కృష్ణ యాదవ్, సమాజ్ వాది పార్టీలోహియా నాయకుడు హరీష్ యాదవ్ లు పొదలకూరు రోడ్ నందు గల జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు జిల్లా పరిషత్ బాలికల స్కూల్ నందు టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడిని గెలుపునకు అందరూ కృషి చేయాలి అని ,చంద్రశేఖర్ రెడ్డి ఉన్నత విలువలు వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని అలాగే సమాజంలో అనేక సేవా కార్యక్రమాలు కరోనా టైం లో రెడ్ క్రాస్ ద్వారా చేసి ఎందరో ప్రాణాలు కాపాడిన వ్యక్తి అని అలాగే పేద,మధ్య తరగతి విద్యార్థులు చదువుకునేందుకు వెసులుబాటుగా కృష్ణ చైతన్య జూనియర్ కాలేజీలు,డిగ్రీ కాలేజీలు స్థాపించి తద్వారా ఎంతోమంది పేద ,మధ్య తరగతి విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించిన వారి ఉన్నత స్థానాలకు చేరేందుకు కృషిచేసిన వ్యక్తి అని కావున ప్రభుత్వ టీచర్స్ మీ యొక్క అమూల్యమైన ఓటు పర్వతరెడ్డి శేఖర్ రెడ్డి కి వేసి గెలిపించవలసిందిగా ప్రార్థిస్తూ పొదలకూరు రోడ్డు జడ్పీ ఉన్నత జడ్పీ కొన్నత బాలికల పాఠశాల నందు ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. అలాగే ప్రభుత్వ టీచర్స్ అందరినీ అభ్యర్థించడం జరిగింది.

జిల్లాలో మద్యం విక్రయాల నిషేదం: ఎన్నికల అధికారి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు::జిల్లాలో ఈనెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పోలింగ్ 48 గంటల ముందు నుంచి జిల్లాలో మద్యం విక్రయాలను నిషేధిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఈనెల 13వ తేదీన శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు 11వ తేదీ సాయంత్రం 4 గంటల నుండి 13వ తేదీ పోలింగ్ ముగిసే సాయంత్రం 4 గంటల వరకు డ్రై డేగా ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఆ ప్రకారం జిల్లా వ్యాప్తంగాఆ సమయంలో మద్యం దుకాణాలు, బార్లు, క్లబ్బులు,కల్లు దుకాణాలు అన్ని మూసి వేయడం జరుగుతుందని ఎటువంటి పరిస్థితుల్లో మద్యం అమ్మకాలు జరపరాదనిజిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ నిబంధనలు ఎక్సైజ్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, పోలీసు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో కచ్చితంగా అమలు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

మండలి ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-బిట్రగుంట: ఈనెల13 వతేదీ జరగనున్న శాసనమండలి ఎన్నికలలో తూర్పు రాయలసీమ జిల్లాల నుండి వైకాపా బలపరిచిన అభ్యర్థులుగా పోటీచేయుచున్న పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిపర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలను గెలిపించాలని కావలి శాసన సభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిపిలుపునిచ్చాడు ఈమేరకు బోగోలు విశ్వనాథరావుపేటమేజర్ పంచాయతీలలో ఆపార్టీకన్వీనర్ మద్దిబోయినవీరరఘు జడ్పిటిసికీర్తన ఆధ్వర్యంలోశుక్రవారంప్రచారం నిర్వహించారు ఆంధ్ర ప్రదేశ్ లోమరిన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయాలంటే శాసనమండలిలో వైకాపా అభ్యర్థులగెలుపు అవసరమన్నారు. పైకార్యక్రమంలో గందూరి శ్రీనివాసులుఏకే సుందరరాజుమద్దిబోయినశేఖర్ పెండ్లివెంకటేశ్వర్లు షమీవుల్లా బొంత సుధీర్ మద్దిబోయినరాగయ్యతదితరులుపాల్గొన్నారు

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థుల శాసన మండలి ఎన్నికలు మార్చి 13 తేదిన జరిగే ఎన్నికలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ మీగడ వేంకటేశ్వర్లు ఎమ్మెల్సీ పొక్కి రెడ్డి బాబు రెడ్డిలకు మ్నెదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలిపించాలని జలదంకిలోని స్నురే చెంచు భవనంలో జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో బికేఏంయూ నెల్లూరు జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గాబాబు ఏఐఏడబ్ల్యుయ్యు జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ళూరు మాల్యాద్రి కాంగ్రెస్ సేవదళ్ వేలమ్మురి శివ శేఖర్ రెడ్డి కోరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాసన మండలిలో నిరుద్యోగులు కాంట్రాక్టు కార్మికులు ఔట్ సోర్సింగ్ వెట్టి చాకరి విధానాల రద్దుకు రెగ్యులర్ ఉద్యోగ కల్పనకు పాత పెన్షన్ విధానం కల్పన కోరకు శాసన మండలిలో ప్రజల పక్షాన వినిపించే ప్రశ్నించే గొంతును అభ్యర్థులను శాసన మండలికి పంపాలని కోరారు. మూడున్నర సంవత్సరాల నుండి ఉపాధ్యాయ నిరుద్యోగుల సమస్యలు పరిష్కారించ కుండ వారి మీద నిర్బందాన్ని ప్రయోగిస్తున్నరని అన్నారు. శాసన మండలి ఎన్నికలలో మీగడ వేంకటేశ్వర రెడ్డి పొక్కి రెడ్డి బాబు రెడ్డిలకు ఓటు వేసి గెలిపించాలని సమావేశంలో కోరారు. ఈ కార్యక్రమనికి వ్యవసాయ కార్మిక సంఘం మండలి కార్యదర్శి యం ఆంటోని బాబు బత్తిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలపై కీలక సమావేశం

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 14 క్లస్టర్ ఇంచార్జిలు, టిడిపి ముఖ్య నేతలు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి ఆలపాటి రాజా ఎమ్మెల్సీ ఎన్నికల్లో సర్వశక్తులు ఒడ్డాలని టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసే విధానాన్ని ప్రతి ఓటర్ కు టిడిపి నేతలు అర్థమయ్యేలా వివరించాలని అబ్దుల్ అజీజ్ సూచనలు ప్రభుత్వ వ్యతిరేక ఓటు ఎక్కువగా ఉందని దానిని సద్వినియోగం చేసుకోవా లన్నారు. రూరల్ నియోజకవర్గ పరిధిలోని మొత్తం క్లస్టర్ వారీగా పరిస్థితిని మాజీమంత్రి ఆలపాటి రాజా సమీక్షించారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్లు రాజా నాయుడు, పెంచలనాయుడు, జన్ని రమణయ్య మాదిగ, జలదంకి సుధాకర్, మాతంగి కృష్ణ, ఊరందరూ సురేంద్రబాబు, పనబాక భూలక్ష్మి, సాబీర్ ఖాన్, రఘురామయ్య, ఆశిక్, అస్లాం, కనపర్తి గంగాధర్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

బిలకూట క్షేత్రం హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బిలకూట క్షేత్రంహుండ లెక్కింపు కార్యక్రమం గురువారంఅర్ధరాత్రివరకుకొనసాగింది. ఈనెల రెండవతేదీ నుండి ఎనిమిదవ తేదీవరకు నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాలలో స్వామివారికి భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించగా 1793811వచ్చినది. ఆలయ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో దేవాదాయ శాఖ కోవూరు ఇన్స్పెక్టర్ సుధీర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈలెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి ముఖ్య కార్య నిర్వహణాధికారి అరవ రాధాకృష్ణ దేవస్థానంసిబ్బంది రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు

ప్రత్తి పంటల సందర్శన

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండల వ్యసాయ అధికారి ఎస్. రామ్ మోహన్ ఆధ్వర్యంలో పడమటినాయుడు పల్లి రైతు భరోసా కేంద్ర పరిధిలోని ప్రత్తి పంటలను కె.వి.కె. శాస్త్ర వేత్త డా. డి. విజయ్ కుమార్ నాయక్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఈ ఆర్. బి.కె. పరదిలో సుమారుగా 200 ఏకరాలలో ప్రత్తి సాగుచేస్తున్నారు అని రైతులు అందరూ శాస్త్ర వేత్తల సలహాలు పాటించి పురుగులు మరియు తెగుళ్ళు నివారించు కోవాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం సస్యరక్షణ శాస్త్రవేత్త విజయ్ కుమార్ నాయక్ మాట్లాడుతూ ఈ ఆర్. బి.కె. పరిధిలో ప్రత్తి పంట 2-3 నెలల దశలో ఉన్నందున గులాబి రంగు పురుగు ఉదృతి ఎక్కువ అయ్యే అవకాశం ఉందని తెలియచేశారు. అదే విధంగా గులాబి రంగు పురుగు మరియు రసం పీల్చే పురుగు లను సామూహిక నివారణ చర్యలు చేపట్టాలని రైతు లకు సూచించారు. గులాబి రంగు పురుగు నివారణకు ముందుగానే సింతటిక్ పైరిత్రైడ్ మందులను పిచికారి చేయకూడదని శాస్రతవేత్తల సలహాలను పాటించాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు ప్రశాంతి, సురేశ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

మత్స్యకార కాపులను అభినందించిన ఆవులవాసు

విశాలాంధ్ర -నెల్లూరు బ్యూరో: కోవూరు నియోజకవర్గం లోని రామచంద్రపురం గ్రామ తీర ప్రాంత మత్స్య కారులు కు గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా కొత్త కాపులను ఎన్ను కోవడం జరిగింది, ఈ నేపథ్యంలో నియోజకవర్గం మత్స్య కారనేత యువజన విభాగం వైసిపి కమిటీ సభ్యులు ఆవుల వాసు, ఈ కాపులు ను ప్రత్యేకంగా అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు, ఈ నేపథ్యంలో నే గ్రామ అభి వృద్ధికి దోహద పడాలని వాసు సూచించారు, ఈ క్రమంలో వాసుకు కూడ మత్స్య కార కాపులు శాలువా కప్పి సత్కరించి, అభినందనలు తెలిపారు, ఎంతో సందడి వాతావరణం ఏర్పడింది, ఒక గ్రామానికి ముగ్గురు కాపులు ఉంటారు, అదేవిదంగా పెద్దలను కొంత మందిని ఎన్నుకోవడం జరిగింది, ఇక్కడ అనాదిగా వస్తున్న కుల సంప్రదాయం అని అన్నారు.

పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించండి :ఉపసర్పంచ్

విశాలాంధ్ర-మనుబోలు: తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైయస్సార్సీపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డిని అత్యధిక మెజార్టీ కల్పించాలని జట్ల కొండూరు ఉప సర్పంచ్ తులసి రాంయాదవ్ పేర్కొన్నారు. పెద్దలు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచనలు మేరకు ఆవుల తులసి రామ్ యాదవ్ శుక్రవారం జట్లకొండూరు పంచాయితీలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ లో పేర్నేటి శ్యాం ప్రసాద్ రెడ్డికి 1 ప్రాధాన్యత ఓట్ వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని పట్టభద్రులు లు తెలియచేసినారు,శ్యాం ప్రసాద్ ప్రజలకు సేవచేయడం ముందు వరసలో వుంటారు అని తెలియచేసినారు, అలాంటి వారికీ జగన్ ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేసినారు. కార్యక్రమం లో రాజా రెడ్డి, ప్రసాద్ నాయుడు, రమేష్, శివ, దిలీప్, శ్రవణ్, సురేష్ మల్లి, విజయ్, జాకిర్ పట్టభద్రులు తదితరులు ఉన్నారు.

న్యాక్ చే "ఏ" గ్రేడ్ గుర్తింపు సాధించిన ఆర్ఎస్ఆర్

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) చే "ఏ" గ్రేడ్ గుర్తింపు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి వి ఎన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మరియు డైరెక్టర్ డాక్టర్ కే రాజారెడ్డి మాట్లాడుతూ ఆర్ ఎస్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఒక మైలురాయిని సాధించినట్లు తెలుపుతూ విద్యార్థులకు చక్కని విద్యతో పాటు ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ సౌకర్యాలు కల్పించడం జాతీయస్థాయిలో గుర్తింపు పొంది మొదటి సైకిల్ నందు నాలుగు పాయింట్లు గాను న్యాక్ సంస్థ వారు ఏ గ్రేడును ఇచ్చినారని వారు తెలిపారు. ఇంకా వారు మాట్లాడుతూ కాలేజీ స్థాపించిన నాటి నుండి గోల్డ్ మెడలను యూనివర్సిటీ స్థాయిలో సాధించుట మంచి ఉద్యోగ అవకాశాలను కల్పించుట ప్రధాన ఉద్దేశం గా జాతీయ స్థాయి కమిటీ గుర్తించినందున మా కళాశాలకు ఏ గ్రేడ్ ఇవ్వటం జరిగిందని తెలిపారు. అలాగే కళాశాలకు ఏ గ్రేడ్ సాధించడానికి సహాయ సహకారాలు అందించిన అధ్యాపకులకు మరియు అధ్యాప కేతర సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలిపారు. అలాగే కళాశాల చైర్మన్ కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సతీమణి కళాశాల సెక్రటరీ ఆదిలక్ష్మి గార్లు మాట్లాడుతూ ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మైలురాయిని అధికమించి న్యాక్ చే "ఏ" గ్రేడ్ మరియు యూజీసీ వారిచే సాధించినందుకు సిబ్బందికి ధన్యవాదాలు తెలిపినట్టు కూడా తెలిపారు. ఈ సమావే శంలో కళాశాల పరిపాలన అధికారి ఆర్వి రమణారెడ్డి, న్యా క్ కోఆర్డినేటర్ వి. సునీల్ రెడ్డి, న్యాక్ కో కన్వీనర్ కె జగదీష్ అన్ని విభాగాల అధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎంఎల్సి కంచర్ల ను గెలిపించాలని టిడిపి ప్రచారం

విశాలాంధ్ర-రాపూరు: ఎంఎల్సి ఎన్నికలు దగ్గర పడడంతో పార్టీ ల వారివారి పార్టీ అభ్యర్థుల గె లుపు కోసం ప్రచారం ముమ్మరంచెసారు, శు క్రవారం తెలుగుదేశంపార్టీ పట్టభద్రుల ఎంఎల్సి కంచర్ల శ్రీకాంత్ గెలుపుకోసం రాపూరు టౌన్ లో వేంకటగిరి నియోజక వర్గ మాజీశాసన సభ్యులు,వెంకటగిరి ఇంచార్జ్ కురుగొండ్లరామకృష్ణ,టిడిపి రాష్ట్ర కార్యద ర్శి లోహిత్ లో ప్రత్యక్ష పర్యేక్షణలో మండల అధ్య క్షులు దందోలు వేంకటేశ్వ ర్లు,తిరుపతి పార్లమెంట్ జిల్లా మైనారిటీ ఉపాద్యాక్షులు,రాపూరు పట్టణ అధ్యక్షులు షేక్ ముక్తార్ అద్వార్యంలో తిరుపతి పార్ల మేంట్ అదికారప్రతినిధి నువ్వుల శివ రామ కృష్ణ,రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యనిర్వహక కార్యదర్శి పచ్చిగళ్ళ రత్నం,మండల ఉపాద్యాక్షులు సయ్యద్ ఖాజామోహిద్దీన్, మండల మహిళా అధ్యక్షురాలు రవణమ్మ, పట్టణం ఉపాధ్యాక్షులు గజరా వేణుగో పాల్ రాపూరు పట్టణంలోనిపట్టభద్రుల వ్యాపార స్తుల, పట్టభద్రులఇంటి వద్దకు వెళ్ళి టిడిపి ఎమ్మెల్సీ అభ్యార్ధి కంచర్ల శ్రీకాంత్ కు తమ ఓటు వేసి అత్యధికమెజా ర్టీతో గెలిపించాలని కరపత్రాలు పంచి ఓటర్లను అభ్యర్థిస్తూప్రచారం చెయడం జరి గింది.ఈ ప్రచా రంకార్యక్రమంలోప్రధానకార్యదర్శి సంకల పాపయ్య, తెలుగు యువత నియోజకవర్గ ఉపా ధ్యక్షులు షేక్ అహ్మద్, సిహెచ్ మ హేష్ మండల మైనారిటీ అధ్యక్షులు గౌన్ బాషా, కే బాల య్య, షేక్ లతీఫ్, అల్లం రాఘవయ్య,బత్తల సాయి కుమార్,మం డల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తోమాటి పెంచలయ్య, తది తరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థుల విజయానికి సహకరించండి

విశాలాంధ్ర -కొడవలూరు: వై సి పి బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డిసియంయన్ ఛైర్మన్ వీరి చలపతిరావు శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై యస్ జగన్పే మోహన్ రెడ్డి పేదలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని ఆయనకు యువత మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేసారు. ఈయన వెంట యం పి పి గాలి జ్యోతి, సర్పంచ్ సునీత, నాయకులు పెద్ది రెడ్డి మధుసూదన్ రెడ్డి, మైనారిటీ నాయకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

అనురాధకు శ్రీరామ సాయిబాబా ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-కందుకూరు: మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల హక్కుల కోసం ఉద్యమం చేసిన సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ద్రోణాదుల అనురాధకు శ్రీరామ సాయిబాబా ప్రతిభా పురస్కా రాన్ని అందజేశారు.శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు చేతులమీదుగా శుక్రవారం ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా మహిళా ప్రధాన ఉపాధ్యాయురాలు ద్రోణాదుల అనురాధకు శ్రీరామ సాయిబాబా ప్రతిభా పురస్కారాన్ని అందజేయడం సంతోషంగా ఉందని అన్నారు. దేశానికి సేవలందించిన మహనీయులను స్మరించుకోవడం, వారు చూపిన మార్గంలో నడవడం మన బాధ్యత అని అన్నారు. ప్రధానోపాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే లాంటి మహనీయురాలు వర్ధంతి సందర్భంగా ఈరోజు పురస్కారాన్ని అందుకోవటం ఒక అదృష్టం అని అన్నారు.అలాంటి మహనీయుల బాటలో నడవడం, వారిని గౌరవించుకోవడం మనందరి కర్తవ్యం అని అన్నారు.రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ వివిధ రంగాల్లో సేవలందిస్తున్న వారికి మా శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ తరఫున ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్నమూరి శ్రీను పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ

విశాలాంధ్ర-మర్రిపాడు: మర్రిపాడు మండలం చుంచులూరు ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి ప్రస్తుతం కొమరిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న ఎం.వి చలపతి తను చదివిన చుంచులూరు ఉన్నత పాఠశాలకు తన తండ్రి ముడిమి వెంకటస్వామి జ్ఞాపకార్థం మైక్ సెట్ ను బహూకరించాడు.ఈ మైక్ సెట్ ను వారి తల్లి ముడిమి రామలక్ష్మమ్మ చేతుల మీదుగా శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయునికి అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ పాఠశాల అవసరాలను గుర్తించి పాఠశాలకు మైక్ సెట్ ను బహుకరించినందుకు వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియచేశారు.ఇలాగే పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కలిశెట్టి రాజేంద్ర కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు కర్యావుల రమణయ్య,మురళీమోహన్,అశోక్,వెంకట రెడ్డి,మాధవరావు,సురేంద్ర,ఓబయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలి:సిపిఐ, సిపిఎం.

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:సిపిఐ సిపిఎంల ఆధ్వర్యంలో శు క్రవారం నెల్లూరులోని గాంధీ విగ్రహం వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు ఉపాధ్యాయులకు నిరుద్యోగులకు పంగనామాలు పెట్టింది అధికారంలోకి రాకముందు సిపిఎస్ రద్దు చేస్తానటువంటి ప్రభుత్వం ఈరోజు దాన్ని విస్మరించింది 13వ తేదీ జరిగే ఎమ్మెల్సీ ఎలక్షన్లో టీచర్లు ఉద్యోగులు నిరుద్యోగులు తగిన గుణపాఠం చెప్తారని. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావుఅన్నారు. సిపిఎస్ రద్దు చేస్తారని జగన్ మోహన్ రెడ్డి ఎన్నికలకు ముందు తాను ఇచ్చిన మాట పూర్తిగా విస్మరించాడని పైగా ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉద్యోగులు ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రచారాల్లో పాల్గొంటే సీరియల్ తీసుకుంటామని ఎటువంటి ముఖ్యమంత్రి ప్రకటన హాస్యాస్పదంగా ఉందని శ్రీనివాసరావు అన్నారు అలాగే గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఉపాధ్యాయ నియోజకవర్గాల నుండి అభ్యర్థులను పెట్టలేదని అయితే నేను జగన్మోహన్ రెడ్డి వాటిని కూడా తాను సొంతం చేసుకోవాలని ఎన్నికలలో ఇష్టానుసారంగా దొంగ ఓట్లను చేర్పించడమే కాక ఈరోజు సారాయి కాంట్రాక్టర్లు దొంగ సారా కేసులలో ఉండేటువంటి వారిని అభ్యర్థులుగా నిలబెట్టిందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని అలాగే ఉపాధ్యాయులు ఉద్యోగుల పీఎఫ్ మొత్తాలను వెంటనే వారి ఖాతాలలో జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షాన్ వాజ్ మాట్లాడుతూ అధికార దాహం కోసం ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను పూర్తిగా కాక నేడు ప్రజలకు అవసరమైనటువంటి కనీస సౌకర్యాలనుకున్న ఏర్పాటు చేయకుండా పోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో ముఖ్యమంత్రి మద్యం కేసులో నిందితులను విద్యను వ్యాపారంగా మార్చేటువంటి టెన్త్ క్లాస్ పేపర్ లీకేజీలు చేసినటువంటి వారిని అభ్యర్థిగా నిలబెట్టడం చూస్తే అసలు వీరికి ఆ సభలకు వెళ్లే అర్హత ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు. ఈరోజు ఈ ఎమ్మెల్సీ ఎన్నికలకు దొంగ బోర్డు నమోదు చేసుకోవడమే కాక ఓటుని వేలాది రూపాయలకు అమ్ముకోవడం ఈ నాయకులు చేస్తున్నటువంటి పని ఇటువంటి వారిగా మనము ఈ సభలకు పంపించవలసిన అవసరం ఉందా ఒక్కసారి ఉపాధ్యాయులు పట్టభద్రులు ఆలోచించి వామపక్ష పార్టీలు బలపరిచిన పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిరాజ్ జిల్లా సమితి సభ్యులు నాగేంద్ర ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ఎస్ కే మున్నా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మస్తాన్ సిపిఎంజిల్లా కార్యదర్శి మూలం రమేష్ జిల్లా నాయకులు ఎం మోహన్ రావుమాదాల వెంకటేశ్వర్లు కే అజయ్ కుమార్ నాగేశ్వరరావు మహిళా నాయకురాలు రెహనాబేగం, లతోపాటు ఏఐటీయూసీ సిఐటియు ఏఐవైఎఫ్ డివైఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ లకు చెందిన పలువురు విద్యార్థి నాయకులు కార్మిక సంఘాల నాయకులు కార్యకర్తలు ఇదే నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ రివ్యూ మీటింగ్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో:విద్యుత్ భవన్ లోని స్కాడ బిల్డింగ్ నందు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ చీఫ్ జనరల్ మేనేజర్ హెచ్.ఆర్.డి. డి.ఎస్. వర కుమార్ జిల్లాలోని అధికారులతో ఎస్.ఈ.తో కలిసి రివ్యూ మీటింగ్ జరపడం జరిగింది. ఈ సందర్భంగా వరకుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగస్తులందరు తప్పనిసరిగా బయో మెట్రిక్ హాజరు ను తప్పనిసరిగా వేయాలని తెలిపారు.బయో మెట్రిక్ పరికరాలు ఎక్కడైనా పనిచేయకపోతే వెంటనే వాటిని వాడుకలోకి తీసుకురావాలని ఎస్.ఈ. గారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.ప్రతి అధికారి ఉద్యోగి తప్పనిసరిగా ఆఫీసు గా నిర్దేశించిన సమయానికి ఖచ్చితంగా హాజరు కావలెనని తెలిపారు.జిల్లాలోని అధికారులు ఆఫీసు లకు సర్ప్రైజ్ విజిట్స్ చేయాలని ఆదేశించారు. ప్రతి అధికారి మరియు ఉద్యోగి తను పనిచేస్తున్న ప్రాంతం లోనే నివాసం ఉండాలని, విజిలెన్స్ విభాగం వారు తనిఖీలు చేస్తూ ఉంటారని తనిఖీల్లో ఎవరైనా నివాసం లేరని తెలిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.జిల్లాలోని ఉద్యోగస్తులకు జిల్లాకేంద్రం లో ట్రైనింగ్స్ నిర్వహిస్తూవుంటామని ట్రైనింగ్ వేసిన ఉద్యోగస్తులు ఖచ్చితంగా ట్రైనింగ్ కు హాజరు కావాలని హాజరు కాని వారికి మెమోలు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.విద్యుత్ ప్రమాదాలు జరగకుండా ప్రతి అధికారి జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ ప్రమాదాలపై చైర్మెన్ గారు స్పష్టమైన ఆదేశాలు కూడ ఇవ్వడం కూడ జరిగిందని, ఎక్కడైనా ప్రమాదాలు జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ట్రాన్స్ఫార్మర్స్ మెయింటనెన్సు ఖచ్చితంగా చేయాలని మరియు ఎక్కడైనా పోల్స్ కు క్రీపర్స్ అల్లుకుని ఉంటే సంబంధిత సిబ్బంది పై చర్యలు తీసుకుంటామని కాబట్టి సంబంధిత ఉద్యోగి వారి పరిధిలోని 33 కె.వి. మరియు 11 కె.వి. ఫీడర్స్ ను పెట్రోలింగ్ చేసుకోవాలని తెలిపారు.ప్రతి ఫీడర్ ను జియో ట్యాగింగ్ చేయాలని తెలిపారు.హెచ్.టి.మీటరింగ్ మరియు ఎల్.టి.మీటరింగ్ సర్వీసులు రిలీజ్ చేయు సమయంలో కంపెనీ నిర్దేశించిన నిర్దేశకలను ప్రమాణాలను ఖచ్చితంగా అధికారులు పాటించాలని అలా పాటించనిచో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ట్రాన్స్ఫార్మర్స్ డివిజన్ వారు రిపేర్ కు వచ్చిన ట్రాన్స్ఫార్మర్స్ ను వెంటనే రిపేర్ చేయించి ఉంచాలని వేసవి దృష్ట్యా ట్రాన్స్ఫార్మర్స్ అవసరం ఎక్కువగా ఉంటుందని తెలిపారు.ఎక్కడైనా బ్రేకర్స్ మరమ్మతులకు గురైతే వెంటనే వాటిని యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయాలని ఎక్కడా డైరెక్ట్ చేయరాదని తెలిపారు.కోర్టు కేసులు విషయంలో సంబంధిత లీగల్ సెక్షన్ సిబ్బంది జాగ్రత్తగా ఉండాలని ఈ విషయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ తరచుగా రివ్యూ చేస్తు ఉండాలని తెలిపారు.కంటెంప్ట్ వరకు కేసులు వెళ్లకుండా ముందుగానే లీగల్ సెక్షన్ వారు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కోర్టు కేసుల విషయంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఉద్యోగస్తులపై డిసిప్లినరీ కేసులు ఉండి షోకాజ్ నోటీసులు ఇచ్చి ఉంటే వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులు ప్రతి నెల వాటిపై రివ్యూ చేయాలని తెలిపారు. రెవెన్యూ వసూళ్లు పెంచాలని అధికారులకు తెలిపారు.మరియు డి.సి.లిస్ట్ లను పక్కాగా చేయాలని మరియు రెవెన్యూ సిబ్బంది ఫీల్డ్ నుండి వచ్చిన డి.సి.లిస్ట్ ను రివ్యూ చేయాలని తెలిపారు. కార్పొరేట్ ఆఫీస్ తిరుపతి వచ్చిన ప్రత్యేక బృందం సెంట్రల్ ఆఫీస్ లోని పలు రికార్డ్ లను తనిఖీ చేయడం జరిగింది.కార్పొరేట్ ఆఫీస్ సిబ్బంది ప్రతి సంవత్సరం సెంట్రల్ ఆఫీస్ రికార్డ్ లను తనిఖీ చేయడం జరుగుతుంది అని దానిలో భాగంగా ఈ రోజు నెల్లూరు రావడం జరిగింది అని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్.ఈ. బి.వెంకట సుబ్బయ్య జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళీ, అకౌంట్స్ ఆఫీసర్ విజిత, జిల్లాలోని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,జిల్లాలోని అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్, డివిజన్ ఆఫీస్ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్స్,సీనియర్ అసిస్టెంట్స్పాల్గొన్నారు.

మండలంలో జెసి పర్యటన

విశాలాంధ్ర-జలదంకి: జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక కమ్మవారిపాలెం గ్రామాలలో జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్ శు క్రవారం పర్యటించారు. ఆయా గ్రామాల రైతన్నలతో మాట్లాడారు. రైతన్నలు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామన్నారు. నాణ్యతగా ఉండే విధంగా ధాన్యాన్ని ఆరబెట్టాలని సూచించారు. మద్దతు ధరకే ధాన్యం సేకరణ జరుగుతుందని రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. డిప్యూటీ కలెక్టర్ విద్యాదరి,జలదంకి తహసిల్దార్ పద్మావతి, ఎంపీడీవో శ్రీధర్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి: జెసి

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: జిల్లాలో ఈ నెల 13వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఓటింగ్ విధానంపై ఓటర్లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకురాజకీయ పార్టీ లు తమ వంతు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ శ్రీ రోణంకి కూర్మానాథ్ పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం జాయింట్ కలెక్టర్ వారి చాంబర్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటింగ్ విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని పార్టీల ప్రతినిధులకు సూచించారు. అలాగే ఎన్నికల ప్రక్రియకు సంబంధించి పోలీస్ స్టేషన్లు, స్ట్రాంగ్ రూముల ఏర్పాటు, బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి తరలింపు, భద్రత మొదలైన అంశాలపై చేపట్టిన చర్యలను పార్టీల ప్రతినిధులకు వివరించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ, వైయస్సార్సీపి, భారతీయ జనతా పార్టీ, టిడిపి ప్రతినిధులు మురళీమోహన్, కాళేశ్వరరావు, చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి,ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఉండాలి

పద్మశ్రీ కొలకలూరి ఇనాక్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శు క్రవారం నెల్లూరు రాంజీ నగర్ లోని ఆర్చిడ్ ఇంగ్లీష్ మీడియం నందు విద్యార్థుల-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీవెంకటేశ్వర యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సెలర్ పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ మాట్లాడుతూ విద్యార్థికి ఉపాధ్యాయుల పట్ల గౌరవం ఉండాలి. అదే విద్యార్థికి తల్లి దండ్రుల పట్ల స్నేహ పూర్వకమైన అనుభందం ఉండాలని కోరారు. స్కూల్ కరెస్పాండెంట్ సి.శశిధర్ మాట్లాడుతూ పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ మా స్కూలుకు విచ్చేసి విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆత్మీయంగా పలకరించడం ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు. అనంతరం ఇనాక్ ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముస్లిం ఆదరాభిమానాలు మర్చిపోను :ఎమ్మెల్యే అనిల్

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: ముస్లిం సోదరులు తనపై చూపిస్తున్న ఆదరాభిమానాలతో పాటు తన రాజకీయ ఎదుగు దలకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి రుణం ఈ జన్మలో తీర్చుక లేనని మాజీ మంత్రి నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఇటీవల వైసిపి మైనార్టీ నేత సిద్ధిక్ జిల్లా వైసీపీ మైనార్టీ సెల్ అధ్యక్షులుగా నియమించబడడంతో శుక్రవారం ఆయన క్యాంపు కార్యా లయం నందు డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్.. బోర్డ్ చైర్మన్ మీరా పలువురు కార్పొరేటర్లు ముస్లిం మత పెద్దలు సోదరులతో కలిసి సిద్ధిక్ ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ను ఘనంగా సత్కరించారు. ఈ సంద ర్భంగా అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో నివసించే ప్రతి ఒక్క ముస్లిం కుటుంబానికి ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని ముస్లింలకు ఎల్లవేళలా అండగా ఉంటూ వారి కష్టసుఖాలలో ఇంటి బిడ్డగా అండగా నిలుస్తానన్నారు.

లారీ కింద పడి గొర్రెలు మృతి

విశాలాంధ్ర-కొండాపురం: కొండాపురం, మండలం లారీ ఢీకొని 18 గొర్రెలు మృతిచెందిన ఘటన శుక్రవారం మండలంలోని నేకునాంపేట పంచాయతీలో చోటుచేసుకుంది. గ్రామంలోని ఎస్సీకాలనీకి చెందిన నలగట్ల రాజారావు అనేవ్యక్తి తన గొర్రెలను మేతమేపుకునేందుకు వెళ్తుండగా జడ్పీ ఉన్నతపాఠశాల దాటగానే కొండాపురం వైపునుండి వస్తున్న వరికోతమిషన్ తరలించేలారీ అతివేగంగా వచ్చి గొర్రెలను ఢీకొట్టిందన్నారు. లారీ కిందపడి 18 గొర్రెలు అక్కడకక్కడే మృతిచెందాయన్నారు. డ్రైవరు లారీని అక్కడే వదలి పరారయ్యాడన్నారు. విషయాన్ని తెలుసుకొని సంఘట స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమయిన లారీపై కేసునమోదుచేసి సీకేయడం జరిగిందని ఎస్సై బాజావలి తెలిపారు. ఇదిలావుండగా బాధితుడు నలగట్ల రాజారావు మాట్లాడుతూ. కుటుంబపోషణకొరకు ఇటీవల అప్పుచేసి గొర్రెలను కొనుక్కున్నానని మృతిచెందిన గొర్రెల విలువ సుమారు 35 లక్షల వరకు ఉంటుందని నాకు న్యాయంచేసి ఆదుకోవాలని సందర్భంగా ఆయన స్థానికులను పోలీసులను కోరారు.

దొంగతనాలకు పాల్పడుతున్న నకిలీ పోలీస్ అరెస్ట్

విశాలాంధ్ర - కావలి : పోలీస్ అని తనని తాను ఇతరులకు పరిచయం చేసు కుంటూ దొంగతనాలకు పాల్ప డుతున్నవ్యక్తిని అల్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కావలి డిఎస్పి కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేఖరుల సమావేశంలో డిఎస్పి వెంకట రమణ మాట్లాడుతూ కృష్ణా జిల్లాకు చెందిన బండి రామకృష్ణ పలు దొంగతనాలకు పాల్పడ్డాడని తెలిపారు. పోలిస్ గా పరి చయం చేసుకొని ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అనంతరం వారి ఇంటిలోనే ఉంటూ ఖర్చులకు డబ్బులు తీసుకోవడం, వారి వాహ నాలను దొంగిలించడం జరుగుతుందన్నారు. ఈ విధంగా అల్లూరు పోలీసు స్టేషన్ పరిధిలో ఒకరి ఇంట్లో ఉంటూ వారి బండిని, దగదర్తి పోలీసు స్టేషన్ పరిధిలో మరో బండిని దొంగిలించడం జరిగిందన్నారు. బండ్లు దొంగిలించారన్న పిర్యాదు మేరకు నిందితుడిని పట్టుకొని అతని వద్ద నుండి రెండు వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ సిఐ రాజేష్, అల్లూరు ఎస్సై శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వేమిరెడ్డిరెడ్డి కి వైయస్సార్ సీపీ సాంస్కృతిక విభాగంకృతజ్ఞతలు

విశాలాంధ్ర-నెల్లూరు బ్యూరో: నెల్లూరు జిల్లా వైయస్సార్ సిపి సాంస్కృతిక శాఖ విభాగ అధ్యక్షులుగా నియమితులైన నెల్లూరు నారాయణ బాబు జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 25 సంఘాల భాస్కర్ డాన్స్ మాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజు, సెక్రటరీ కోదండపాణి, చిట్టిబాబు, కంచి జనార్ధన్, కరిముల్లా , రమణయ్య, విజయ్ , వెంకీ ఇతర కళాకారులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ సిపి ఎంఎల్సి గెలుపు కోసం ప్రచారం

విశాలాంధ్ర -రాపూరు: పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గరవు తుండగా వైఎ స్ఆర్ సిపి నాయకులు ప్రచారం ముమ్మరంచెసారు తిరుపతి జి ల్లా అధ్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి ఆదే శాల మేరకు రాపూరు లో వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు రాష్ట్ర వైఎస్ఆర్ సిపి రైతు సంఘం ప్రధాన కార్యదర్శి బత్తిన పట్టాభి రామిరెడ్డి, పెంచలకోన ఆలయ పాలక వర్గ మాజీ చెర్మ న్,రాపూరు మండల వ్యవసా య సలహామండలి చెర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి వారి అధ్వర్యంలో రాపూరుటౌన్ లో మండల నాయకు లు కమిటిలు గా ఏర్పడి పట్టభద్రుల ఎంఎల్సి గా పెర్నేటి శ్యాంప్రసాద్ రెడ్డి గె లుపు కోసం నెల్లూరు రవీంద్రా రెడ్డి ప్రత్యక్ష పర్యవేక్షణలో రా పూరు మండల ఎఎంసి చైర్మన్ గంగిశేట్టి వేంకటేశ్వర్లు, సచివాల య కన్వీనర్లు మాదమల పిచ్చి రెడ్డ, దమ్మాయి రమణయ్య, ఏ టూరి బ్రదర్స్ మొరళీ రెడ్డి,విజయశేఖర్ రెడ్డి,గుండు రాఘవయ్య, అంగడి శంకరయ్య, వరబాబు, ఎల్లయ్య,నాగేశ్వరావు,మరోక వార్డులో మండల మైనా రిటీ నాయకులు డాక్టర్ ఖాదర్ భాషా,రాపూరు లోని షా దీ మంజిల్ చెర్మన్ గౌస పీర్,ఈద్గా (ముస్లీం ప్రార్ధనా మందిరం) కమిటి చెర్మన్ (కోకిలా) బాబు, ఎఎంసి వైస్ చైర్మన్ గంగిశె ట్టి, పట్టణంమైనారిటీనాయకులు షేక్.చిన్న మస్తా న్, బాబు, మహ మ్మద్దీ,సాదత్, అల్లాభక్షు, ప్రచా రం చేస్తూ కరపత్రాలు పంచి ఓ ట్లు అభ్యర్థస్తూ ప్రచారం చెయడం జరిగింది.

వైఎస్ఆర్ సిపి ఎంఎల్సిలను గెలిపించండి:ఎంపిపి

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండల ప్రజా పరిషత్ అధ్య క్షులు వైఎస్ఆర్ సిపి నాయకు లు రాపూరు మండల స్థానికులు చెన్ను బాలకృష్ణారెడ్డి రాపూరు మండలంలోని పట్టభద్రులు ఉపాధ్యా యులు తూర్పురాయ లసీమ పట్టభద్రుల వైస్సా ర్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి పెర్నటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి ని,ఉపాధ్యాయుల నియోజకవర్గ ఎంఎల్ సి అభ్య ర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నిఅత్యధిక మెజారిటీ మీ ఓట్లు వేసి గెలిపించలాని చెన్ను బాల కృష్ణారెడ్డి అభ్యర్థిస్తూ ప్రకటనద్వార అభ్యర్థిం చారు. ఈ నెల 13 వ తేది జర గనున్న ఎంఎల్ సి ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు పెర్నాటి శ్యామ్ ప్రసా ద్ రెడ్డి, పర్వాతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి లకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించ వల సినదిగా రాపూరు మండలంలోని అన్ని గ్రామాల పట్టభద్రులు, ఉపాద్యాయు లకు తెలియజెసారు.

తలనీలాలు వేలం పాట వాయిదా

విశాలాంధ్ర-వలేటివారిపాలెం. మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రం అయిన మాల కొండ మాల్యాద్రి లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంలో నేడు జరిగిన తలనీలాలు వేలం పాట వాయిదా పడినట్లు ఆలయకార్య నిర్వాహణాధికారి కె.బి శ్రీనివాసరావు తెలియజేశారు. మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో ఆలయకార్య నిర్వాహణాధికారి కె.బి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కందుకూరు జనార్ధన్ స్వామి ఆలయకార్యనిర్వాహణాధికారి బైరాగి పర్యవేక్షణలోఏప్రెల్ 1నుండి మార్చి 31 వరకు భక్తులచే సమర్పించు తలనీలాలు వసూలు చేసుకొను హక్కు ను నాలుగవ సారి వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటలో సరియైన పాటరాని కారణంగా వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈ వేలం పాట లో ఆలయసిబ్బంది వెంకటేశ్వర్లు, నారాయణ, పాటదారులు సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా సావిత్రిబాయి పూలే వర్ధంతి

విశాలాంధ్ర- ముత్తుకూరు: భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలను ముత్తుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెంచురామయ్య సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంఘిక సంస్కర్త జ్యోతిరావు పూలే సమాజంలో ఉన్న రుగ్మతలను పోవాలని, సమాజంలో అందరూ సమానమని సమాజ అభివృద్ధి కోసం ఆయన పోరాటం చేశారన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ఆయన సతీమణి అయిన సావిత్రిబాయి పూలే మహిళలకు కూడా విద్య అవసరమని స్వయంగా తానే బడుగు బలహీన వర్గాల వద్దకు వెళ్లి చదువు చెప్పడం జరిగింది అన్నారు. ఆనాటి సాంఘిక దురాచారాలను పోగొట్టేందుకై ఇద్దరు ఎంత కృషి చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

సమాజానికి దిశా నిర్దేశకులు మహిళలే

విశాలాంధ్ర-నెల్లూరు కార్పొరేషన్: సమాజానికి దిశ నిర్దేశకులు మహిళలేనని యువ న్యాయవాది జాతీయ సేవా అవార్డు గ్రహిత ఇర్లా వెంకటరమణయ్య పేర్కొన్నారు. నగరంలోని టౌన్ హాల్లో గురువారం సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో ప్రతిభావంత మహిళలు -2023 కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ భారతదేశంలో అత్యున్నత స్థాయికి ఎదిగిన ప్రతిభావంతులైన మహిళలు ఎందరో ఉన్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని మహిళలు అత్యున్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళలను, విద్యార్థినులను అవార్డులు ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో సృజన సంస్థ నిర్వాహకుడు దగ్గుబాటి రాధాకృష్ణ, ఏపీ ఐ డి సి డైరెక్టర్ మమతారెడ్డి తదితరులు పాల్గొన్నారు

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు వైసీపీ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సమాజాభివృద్ధి కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు సర్పంచ్ ఆవుల మాధవరావు, షేక్ రఫీ, ముప్పారం కిషోర్ పాశం కుమారి, కొండయ్య బల్లిపల్లి మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.